క్లుప్తంగా

సైకిల్ సవారీతో శారీరక ధృఢత్వం



లింగంపేట(ఎల్లారెడ్డి) : సైకిల్ తొక్కడం వల్ల శరీరం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటారని కొంపల్లికి చెందిన సెంట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల బృందం వెల్లడించింది. ఆదివారం లింగంపేటకు చేరుకున్న సందర్భంగా మాట్లాడారు. ఆదివారం ఉదయం 6 గంటలకు కొంపల్లి నుంచి సైకిల్ యాత్రలో 20 మంది పాల్గొని మెదక్, ఎల్లారెడ్డి, లింగంపేట, కామారెడ్డి మీదుగా హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలిపారు. 20 గంటలు 300 కి.మీ సైకిల్ యాత్ర చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సైకిల్ యాత్రలో శంకర్, సత్యనారాయణ, హర్షతో పాటు 20 మంది పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి



బాన్సువాడ : జిల్లాలో ఉన్న ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జిల్లా ఫొటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బాన్సువాడలో ఫొటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసేషన్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ల సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభు, జిల్లా కార్యదర్శి సురేష్, కోశాధికారి భూపాల్ రెడ్డి, బాన్సువాడ మండల గౌరవ అధ్యక్షులు గంగాధర్‌యాదవ్, అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులున్నారు.

పేద బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వాలి



ఎల్లారెడ్డి : బీద బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాస శర్మ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిలో జిల్లా బ్రాహ్మణ సమాజ సమావేశాన్ని నిర్వహించారు. ధూపదీప నైవేద్య పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సత్వరం పథకం వర్తించేలా చర్యలను తీసుకోవాలన్నారు. ప్రతినెలా ఒక డివిజన్‌లో సమావేశం నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, కోశాధికారి నవీన్‌కుమార్, సహాయకార్యదర్శి జోషి శ్రీధర్, సంఘం నాయకులు భీంరావు, సురేందర్ తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని దావల్‌మల్కపల్లి గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు మురికి కాలువలలో చెత్త పారవేయవద్దని, ఇంటిఎదుట మురికికాలువల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులున్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



బీబీపేట : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో రెండురోజుల పాటు జరిగిన స్వదేశీ జాగరణ మంచ్-స్వావలంబి భారత్ అభియాన్ తెలంగాణ ప్రాంత విచారవర్గలో బీబీపేటకు చెందిన డాక్టర్ తంగళ్లపల్లి సంతోష్ గౌడ్ పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ సంబంధిత అంశాలను కార్యకర్తలకు వివరించారు. అంతేకాకుండా మహిళా సాధికారిక ఉద్యోగ కల్పన, సేంద్రియ వ్యవసాయం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరియు సమస్యలు, స్వదేశీ దృష్టి కోణం, పరిష్కారం, మార్గాలు, స్వావలంబి భారత్ సమీక్ష తదితర కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని సంతోష్ తెలిపారు.

ఇటు శునకం.. అటు మర్కటం

- ఇళ్లల్లో దూరి గందరగోళం సృష్టిస్తున్న కోతులు
- బైక్‌ల వెంట పడుతున్న కుక్కలు
- గ్రామాల్లో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



రోడ్డుపై శునకాలు



గజ్యా నాయక్ తండా చౌరస్తాలోని ఆలయ దుకాణ సముదాయం వద్ద కోతుల గుంపు

మాచారెడ్డి : మండల కేంద్రంతో పాటు గజ్యానాయక్ తండా చౌరస్తా, ఘన్‌పూర్, అక్కాపూర్, చుక్కాపూర్, పాల్వంచ మొదలగు గ్రామాల్లో అటు కోతులు, ఇటు కుక్కలు స్వైరవిహారం చేస్తూ అందరిని బెంబేలెత్తిస్తున్నాయి. గ్రామాల్లో ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కోతులు ఇళ్లలోకి దూరి వాటి చేతులకు ఏది దొరికితే అది ఎత్తుకెళ్తున్నాయి. కుక్కలు మాత్రం రోడ్లపై బైక్‌లపై వెళ్లే వారి వెంటబడి భయపెడుతున్నాయి. ఇటీవల మండలంలోని చౌరస్తాకు చెందిన నరేష్ అని యువకున్ని కోతులు వెంబడించాయి. భయంతో పరుగులు తీస్తూ కిందపడి గాయాలపాలయ్యాడు. అలాగే తిరుపతి అనే వ్యక్తి వెంట పడితే ఆయన కూడా కిందపడి కాలు విరిగి మంచం పట్టాడు.

బైక్ పార్క్ చేస్తే చాలు..

ఎవరైనా బైక్ పార్క్ చేస్తే అంతే సంగతులు.. దర్జాగా తనిఖీ అధికారుల్లాగా వచ్చి బండిలో ఏది ఉంటే అది ఎత్తుకెళ్తున్నాయి. ఇటీవల ఓ వ్యక్తి రోడ్డు పక్కన కారు ఆపి మక్కకంకులు కొని కారెక్కుతుండగా మెరుపువేగంతో అతడిపై పడి చేతిలోకి కంకి లాక్కెళ్లింది. ఇళ్ల తలుపులు తీసి ఉంచితే చాలు ఇళ్లల్లో దూరి వస్తువులన్నీ చిందరవందర చేస్తున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎవరైనా చేతిలో కవర్లు తీసుకొని వెళ్తే దాడి చేసి లాక్కెళ్తున్నాయి.

కుక్కలు కరిచేస్తున్నాయ్..

కోతుల సంగతి అలా ఉంటే ఇక కుక్కలు రెచ్చిపోయి మనుషులతో పాటు పశువులను కరుస్తూ గాయపరుస్తున్నాయి. ఇటీవల పాల్వంచ మండల కేంద్రంలో గొర్రెల కొట్టంలో దూరిన కుక్కలు 30 గొర్రెలను కొరికి చంపేశాయి. మండలంలోని సోమారంపేట గ్రామానికి చెందిన ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా గజ్యానాయక్ తండా సమీపంలో కుక్కలు బైక్‌ను వెంబడించాయి. దీంతో భయంతో ఆ యువకుడు బండిపై నుంచి కింద పడి ఆస్పత్రి పాలయ్యాడు. గతేడాది అంకిరెడ్డి పల్లి తండాలో ఊయలలో పడుకున్న ఏడాది బాబును కొరికి గాయపర్చాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా రు 3లక్షలు ఖర్చయ్యాయి. కుక్కలు అక్కడక్కడ దాడులు చేస్తూ కొరికి చంపినా ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరమని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుక్కలు,కోతుల బెడద నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఉత్సాహంగా స్నేహితుల దినోత్సవం



చేతికి ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు చూపుతున్న సభ్యులు



నిజాంసాగర్‌లో స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కామారెడ్డి అర్బన్ : స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిప్పిరి వెంకటి, స్నేహితులు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : పదోతరగతి క్లాస్‌మేట్ ఎడ్ల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి స్నేహితులు భరోసానిచ్చారు. ఆదివారం మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు రూ.11 వేలు ఆర్థిక సాయం చేశారు. పిల్లల ఉన్నత చదువులకు కూడా సాయం చేస్తామన్నారు. స్నేహితుల దినోత్సవం రోజు తమ స్నేహితుడు లేకపోవడం బాధగా ఉందని కన్నీటిపర్యంతమయ్యారు. దఫేదార్ విజయ్‌కుమార్, జక్కానీ హరీష్, దర్జి రాజు, పెంటబోయిన దుర్గయ్య టీచర్, దండు నాందేవ్ తదితరులు ఉన్నారు.

రామారెడ్డి : మండలవ్యాప్తంగా స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం రామారెడ్డిలో ఆర్యవైశ్య సంఘంలోని స్నేహితులందరికీ కలిసి ఒకచోట చేరి చిన్ననాడు బాల్యంలో చేసిన చిలిపిపనులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పడిగెల శ్రీనివాస్ గుప్తా, అద్దగుల శ్రీనివాస్‌గుప్తా, కొమ్ము సత్యం పాల్గొన్నారు.

మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ ఆధ్వర్యంలో..

కామారెడ్డి అర్బన్ : పట్టణంలోని మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా ఒక్కచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



రాజంపేటలో కలుసుకున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు



మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ సభ్యుల సంబురాలు

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములవ్వాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : నేటి నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సక్సెస్ చేయాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ అన్నారు. నేటి నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం, 6న తాగునీరు, వాననీటి హార్వెస్టింగ్, 7న డ్రెయిన్ల క్లీనింగ్, గుంతలను పూడ్చడం, 8న ఫోకస్ హెల్త్, 9న ఇనిస్టిట్యూషన్స్ తదితర పనులు చేయిస్తామన్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీవో ప్రకాష్ అన్నారు. నేటి నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేయడం, స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బాన్సువాడ రూరల్ : సోమవారం నుంచి ప్రారంభించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు పక్కాగా అమలు చేయాలని బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ అన్నారు. అధికారులంతా సిబ్బందితో షెడ్యూల్ ప్రకారం పనిచేయించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు.

చెరువులకు జలకళ



కళకళలాడుతున్న అయిలాపూర్ ఊర చెరువు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని లింగంపేట అయిలాపూర్ గ్రామాల మధ్య ఉన్న ఊర చెరువు నిండుకుండను తలపిస్తోంది. లింగంపేట మండలం పైభాగంలో ఉన్న గాంధారి మండలంలో భారీ వర్షం కురియడంతో పెద్దవాగు పొంగి ప్రవహించింది. దీంతో పెద్దవాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లోని చెరువులకు మత్తడి కాల్వల నుంచి నీరు వచ్చి చెరువుల్లో చేరుతుంది. లింగంపేట ఊర చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో చెరువు కింద ఆయకట్టు రైతులు పంటల సాగు ముమ్మరం చేశారు.

మత్తడి కాల్వతో లింగంపేట, అయిలాపూర్ గ్రామాల శివారులోని సుమారు రెండు వేల ఎకరాల్లో ఖరీఫ్ పంటలకు ఢోకా లేకుండా పోయింది.

కార్యవర్గం ..

అశోక్‌నగర్ రెడ్డి సంఘ కార్యవర్గం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి అశోక్‌నగర్ రెడ్డి సంఘ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా చిందల ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేందర్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోగు కిరణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రాధకిషన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా పి.లింగారెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

భారత్ క్రికెట్ క్లబ్ యూత్ ఫెడరేషన్..



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పాత పట్టణం భారత్ క్రికెట్ క్లబ్ (బీబీసీ) యూత్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిట్టిమల్లె ప్రేంకుమార్, ఉపాధ్యక్షుడిగా మోతే సంతోష్‌గౌడ్, పారునంది ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక ప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు.

జాతీయ మానవహక్కుల సంఘం..

బీబీపేట : జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు మర్రి మహిపాల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షుడిగా జనగామ గ్రామానికి చెందిన



బోధస్ సాయికుమార్, కార్యదర్శిగా బీబీపేటకు చెందిన నీల స్వామిని ఎన్నుకున్నారు. ఈ జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, అనిల్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్య యూత్ క్లబ్..



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం పాత దేవునిపల్లికి చెందిన చైతన్య యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవల శేఖర్, ఉపాధ్యక్షులుగా చెట్కూరి రాజ్‌కుమార్, కార్యదర్శిగా నీలం రవికుమార్, సంయుక్త కార్యదర్శిగా అంకం ప్రకాష్, కోశాధికారులుగా ద్యావరి నవీన్, మొత్కురి నరేష్ తదితరులు ఎన్నికయ్యారు.

శివసాయి రెడ్డి వృద్ధుల సంఘం..

భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామ శివసాయి రెడ్డి వృద్ధుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తక్కళ్ల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఎడ్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సందుగారి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా జగ్గన్నగారి జగ్గారెడ్డి, కోశాధికారి నాగార్తి లక్ష్మారెడ్డి, సలహాదారుడిగా జగ్గన్నగారి ప్రతాప్‌రెడ్డి, మద్ది చిన్న రాజిరెడ్డిలు ఎన్నికయ్యారు.

సన్మానం ..

పశువైద్యాధికారికి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో తాడ్వాయి, ఎర్రాపహాడ్ బీఎంసీల ఆధ్వర్యంలో ఆదివారం బదిలీపై వెళ్లిన మండల పశువైద్యాధికారి రాంచంద్రం, తాడ్వాయికి బదిలీపై వచ్చిన వైద్యాధికారి రమేశ్‌ను సన్మానించారు. పాల కేంద్రాల అధ్యక్షుడు మాట్లాడుతూ రాంచంద్రం 11 ఏళ్ల ఆర్నెళ్ల పాటు మండలంలో పశువైద్యాధికారిగా పనిచేశారన్నారు. కార్యక్రమంలో పాల కేంద్రాల అధ్యక్షుడు నరసింహా రెడ్డి, కిష్టారెడ్డి, సాయిరెడ్డి, కృష్ణమూర్తి, రాజేశ్వర్‌రావు, బీఎంసీ ఇన్‌చార్జీలు నీరంజన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో..



కామారెడ్డి అర్బన్ : ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. జిల్లాలో ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులను ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ ఇందుప్రియ హాజరై సన్మానించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకటి మాట్లాడుతు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పీఈటీలు, భాషా పండితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమోషన్లు ఇవ్వడంతో సంతోషంగా ఉందన్నారు. సంఘం ఎంఈవో ఎల్లయ్య, కౌన్సిలర్ శివకృష్ణమూర్తి జిల్లా అధ్యక్షుడు బి ప్రవీణ్‌కుమార్ సంగయ్య, రాజు తదితరులున్నారు.

రుణమాఫీకి మెలికలు పెట్టడం సరికాదు



కామారెడ్డి క్రైం : రైతులకు చేస్తున్న రుణమాఫీలో ప్రభుత్వం మెలికలు పెట్టడం సరికాదని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు వనం సుధాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంసీపీఐ (యూ) కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఓర్సు నరసింహ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. రైతు రుణమాఫీ విషయంలో భారాస ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి తదితరులున్నారు.

ప్రమాదకర ప్రయాణం..



బాన్సువాడ రూరల్ : గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవాలనే ఆతృతలో కొందరు ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. వరినాట్లు ముమ్మరంగా సాగుతుండటంతో వలస కూలీలు ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణిస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మండలంలోని బుడ్మి గ్రామంలో ఆదివారం వరినాట్లకోసం వచ్చిన కూలీలు తిరుగు ప్రయాణంలో ఇలా ప్రమాదకరంగా వెళ్తున్నారు.

శ్మశాన వాటికకు బెంచీల వితరణ



భిక్కనూరు : మండల కేంద్రంలోని శ్మశాన వాటికలో తుక్కిపాండి సంఘం వారు బెంచీలను ఆదివారం అమర్చారు. రూ. 48 వేల విలువ చేసే 12 సిమెంట్ బెంచీలను తుక్కి నారాయణ-లక్ష్మి, సత్తయ్య-బాలమణి, విశ్వనాథం, సిద్దయ్య, లక్ష్మయ్య-లీల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు అందజేశారు. తదుపరి శ్మశాన వాటికలో మొక్కలను నాటారు.

ఆధ్యాత్మికం

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణం అమావాస్య కావడంతో గ్రామం నుంచే కాకుండా ఎండ్రియాల్, తాడ్వాయి, దేమికలాన్, బూరుగిద్దె, ముస్తాపూర్, నందివాడ తదితర గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజల్లో ఉన్నారు.




గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. గణేశ్‌ను సన్మానించిన వారిలో యువకులు మొట్ట సంతోష్, శ్రీధర్‌గౌడ్, అంజనేయులు, సంజుకుమర్ తదితరులున్నారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా అమ్మవారికి అర్చనలు చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, నస్రుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి సిద్ధరామేశ్వరాలయంలో శ్రావణ మాస మహోత్సవాలు



భిక్కనూరు : దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఈనెల ఐదో తేదీ సోమవారం నుంచిసెప్టెంబర్ రెండో తేదీ వరకు శ్రావణ మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ ఆలయ పూజారులు సిద్ధగిరిశర్మ, రామగిరిశర్మలు లు ఆదివారం తెలిపారు.భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.

పాదయాత్ర భక్తుడికి ఘన సన్మానం

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా మీదుగా తిరుపతికి పాయాత్రగా వెళ్తున్న రంగపర్ గణేశ్‌ను ఆదివారం బూర్గుల్

హనుమాన్ ఆలయంలో..



మద్నూర్(జుక్కల్) : మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో పూజలు నిర్వహించారు. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక మూడు రాష్ట్రాల భక్తులు తరలివచ్చారు. సోమవారం నుంచి శ్రావణ మాసం ప్రారంభమవనుండడంతో మద్నూర్‌లోని సోమలింగాల శివాలయంలో, సలాబత్‌పూర్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన పంపిణీ



భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గోవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవనం కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు బంగారం, భస్మం, తేనే, నెయ్యి, సరస్వతి ఆకు, శంఖపుష్పం ఆకు, అవ్వగంధ, అతిమధురం వంటి వన మూలికలతో తయారు చేసిన స్వర్ణామృత ప్రాశనను చిన్నారులకు అందజేశామన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు

రాజంపేట : బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తుల నరేందర్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మోర్చా కమిటీల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా మోర్చా అధ్యక్షులు మెగావత్ రజిత, బీజెవైఎం మోర్చా అధ్యక్షులు అల్లకొండ అరుణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ, ఉపాధ్యక్షులు మంగలి రమేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా మాలోత్ గణేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బండారి స్వామి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కుమ్మరి సురేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా శ్యామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాదుల హన్మాండ్లు ఎన్నికయ్యారు.

పంటలను ఆశిస్తున్న ఆకుపచ్చ పురుగు

మద్నూర్(జుక్కల్) : వానకాలంలో సాగు చేస్తున్న పత్తి, సోయాబీన్, పెసర, మినుము, కంది పంటలకు విపరీతమైన తెగుళ్లు ఆశించడంతో రైతులు మందులను స్ప్రే చేయడంలో బిజీబిజీగా మారారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన పంటలు కళకళలాడుతున్నాయి. పత్తి, సోయాబీన్ పంట నడుము ఎత్తులో పెరగడం, వర్షాలు కురుస్తుండడంతో పంటలకు పురుగులు ఆశించాయని రైతులు తెలిపారు. పంటలలో విపరీతంగా ఆకుపచ్చ పురుగు పెరిగిపోయిందని రైతులు మందులు స్ప్రే చేస్తున్నారు.

కాలనీల్లో దోమల మందు స్ప్రే..



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని పలు కాలనీల్లో దోమలు, ఈగల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని గ్రామ జీపీ కార్యదర్శికి స్థానిక ప్రజలు కోరగా స్పందించిన కార్యదర్శి ఆదివారం జీపీ సిబ్బందితో పిచ్చి మొక్కలు నివారించేందుకు గడ్డి మందును పిచికారి చేయించారు. కార్యక్రమంలో సిబ్బంది మారుతి,వేంకట్ తదితరులు పాల్గొన్నారు.